
GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 2-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఖాజాగూడ ప్రభుత్వ భూమిపై అధికారుల మౌనం...

## ప్రశ్నలకు సమాధానమెక్కడ?




- సర్వే నంబర్ 27/1పై వరుస కథనాలు వచ్చినా స్పందించని అధికారులు
- ప్రభుత్వ భూమిపై నిర్మాణం జరుగుతుందన్న ఆరోపణలపై చర్యలు ఎప్పుడు?
- అనుమతులు ఎవరిచ్చారు..? పత్రాలు నిజమైనవేనా..?
- అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?
- రెవెన్యూ రికార్డులు, నిర్మాణానికి సంబంధించిన పత్రాలపై మరింత లోతుగా పరిశీలన కొనసాగుతోంది
- పూర్తి సమాచారంతో తదుపరి కథనంలో మీ ముందుకు...




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:**

ప్రభుత్వ భూమిపై ప్రైవేట్ వాణిజ్య నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం ఇప్పటికీ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఖాజాగూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 27/1కు సంబంధించి భూమి స్వభావం, నిర్మాణానికి అనుమతులు, సంబంధిత పత్రాలు, అధికారుల పాత్రపై ప్రశ్నలు లేవనెత్తుతూ ఇప్పటికే కథనం ప్రచురించినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన వివరణ రాకపోవడం గమనార్హం.

2లో

# ఖాజాగూడ ప్రభుత్వ భూమిపై అధికారుల మౌనం... ప్రశ్నలకు సమాధానమెక్కడ?





Presentation Endorsement:

Presented in the Office of the Joint SubRegistrar1, Ranga Reddy (R.O) along with the Photograph impressions as required Under Section 32-A of Registration Act, 1908 and fee of Rs. 60190/- paid ___ and ___ on the 16th day of MAR, 2020 by Sri D. Shiva Shanker

Execution admitted by (Details of all Executants/Claimants under Sec 32A):

| Sl No | Code | Thumb Impression | Photo | Address |
| --- | --- | --- | --- | --- |
| 1 | CL | | D. JANARDHAN::16/03/ [1510-1-2020-5317] | D. JANARDHAN S/O. D. JANGAIAH H.NO.1-13/2, KHAJAGUDA SERILINGAMPALLY, RANGA REDDY |
| 2 | EX | | D.SHIVA SHANKER (GPA H [1510-1-2020-5317] | D.SHIVA SHANKER (GPA HOLDER) S/O. D. JANGAIAH H.NO.1-13/2, KHAJAGUDA VILLAGE, SERILINGAMPALLY, RANGA REDDY DIST. |

Identified by Witness:

| Sl No | Thumb Impression | Photo | Name & Address |
| --- | --- | --- | --- |
| 1 | | D P MANIK::16/03/2020.17 [1510-1-2020-5317] | D P MANIK HYDERABAD |
| 2 | | SESHU KUMAR::16/03/2020 [1510-1-2020-5317] | SESHU KUMAR HYDERABAD |

16th day of March,2020

Signature of Joint SubRegistrar Ranga Reddy

Bk - 1, CS No 5317/2020 & Doct No ___ Sheet 1 of 7 Joint SubRegistrar1 Ranga Reddy (R.O)

E-KYC Details as received from UIDAI:

| Sl No | Aadhaar Details | Address: |
| --- | --- | --- |
| 1 | Aadhaar No: XXXXXXXX0018 Name: Dunna Pothula Manik | S/O Late D Jangaiah, Golconda, Hyderabad, Andhra Pradesh, 500008 |
| 2 | Aadhaar No: XXXXXXXX5851 Name: Seshu Kumar Pilli | S/O Nageswara Rao Pilli, Pavara, East Godavari, Andhra Pradesh, 533450 |
| 3 | Aadhaar No: XXXXXXXX1186 Name: Dunna Pothula Shivashankar | C/O Late D Jangaiah, Secunderabad, Hyderabad, Telangana, 500016 |

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ అధికారులు వద్ద ఉన్న రికార్డుల ప్రకారం ఈ భూమి ప్రభుత్వ భూమిగా ఉందనే అంశం ప్రధానంగా తెరపైకి వచ్చింది. అంతేకాకుండా నిర్మాణానికి సంబంధించి తాము ఎలాంటి అనుమతి ఇవ్వలేదని రెవెన్యూ అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నట్లు సమాచారం. అయినప్పటికీ అదే ప్రాంతంలో ప్రైవేట్ వాణిజ్య నిర్మాణం ఎలా కొనసాగుతోంది అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.

**అధికారుల సమాధానం ఎక్కడ?**

ఒకవైపు భూమి ప్రభుత్వ భూమి అని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయన్న వాదన... మరోవైపు అక్కడ ప్రైవేట్ నిర్మాణం కొనసాగుతుండటం... మరి నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఎలా వచ్చాయి?

**నిర్మాణ అనుమతి ఎవరు ఇచ్చారు?**

〃〃 ప్రక్రియలో ఎవరి పాత్ర ఉంది?

భూమి ప్రభుత్వ భూమి అయితే ప్రైవేట్ నిర్మాణానికి అనుమతి ఎలా లభించింది?

అనుమతుల కోసం సమర్పించిన పత్రాలను అధికారులు ఏ స్థాయిలో పరిశీలించారు?, సందేహాస్పదంగా ఉన్న పత్రాలు ఏమైనా సమర్పించారా?, సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎందుకు కనిపించడం లేదు? ఇలాంటి అనేక ప్రశ్నలకు అధికారులు బహిరంగంగా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**మౌనం ఎందుకు?**

ప్రజా ప్రయోజనానికి సంబంధించిన అంశంపై మీడియా ప్రశ్నలు లేవనెత్తినప్పుడు సంబంధిత అధికారులు వాస్తవాలను వెల్లడించాల్సిన బాధ్యత ఉంది. నిర్మాణం చట్టబద్ధమైతే అనుమతుల వివరాలను వెల్లడించి స్పష్టత ఇవ్వవచ్చు. నిర్మాణం నిబంధనలకు విరుద్ధమైతే చర్యలు తీసుకోవచ్చు. కానీ స్పందించకుండా మౌనం వహించడం మాత్రం మరిన్ని అనుమానాలకు కారణమవుతోంది. ఖాజాగూడ భూములపై గతంలోనూ ప్రభుత్వ భూముల ఆక్రమణ ఆరోపణలు, సర్వే నంబర్లకు సంబంధించిన వివాదాలు న్యాయస్థానాల దృష్టికి వెళ్లిన విషయం తెలిసిందే.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు, GHMC, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ తదితర సంబంధిత విభాగాలు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమి అని తేలితే దానిపై జరిగిన నిర్మాణం విషయంలో బాధ్యులెవరు?

అనుమతులు నిబంధనలకు అనుగుణంగా ఉంటే వాటిని మంజూరు చేసిన అధికారులు ఎవరు?

పత్రాల్లో ఏమైనా అవకతవకలు ఉంటే వాటిని పరిశీలించిన అధికారులు ఎవరు?

ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాల్సిందే

తదుపరి కథనంలో మరిన్ని వివరాలు...

అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం రాకపోవడంతో ఈ వ్యవహారంపై అందుబాటులో ఉన్న రికార్డులు, అనుమతులు, 〃〃 వివరాలు, రెవెన్యూ రికార్డులు, నిర్మాణానికి సంబంధించిన పత్రాలపై మరింత లోతుగా పరిశీలన కొనసాగుతోంది.

నిఘా వ్యవస్థ నిద్రిస్తే... ప్రజా ప్రయోజనాల కోసం ప్రశ్నించే కలమే కాపలాగా నిలుస్తుంది.

అధికారులు స్పందిస్తారా?

లేక మౌనం కొనసాగిస్తారా?

**పూర్తి సమాచారంతో తదుపరి కథనంలో మీ ముందుకు...**

## సీఎం కాన్వాయ్‌లో 2 జెట్టింగ్ మిషన్లు.. జలమండలి చిత్ర విచిత్రాలు

పారిశుద్ధ్య నిర్వహణలో జలమండలి చిత్ర విచిత్రాలు చేస్తున్నది. సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. జలమండలి ఖజానాను ఖాళీ చేసేందుకు సరికొత్త విధానాలు అమలు చేస్తున్నది. ఏకంగా సీఎం కాన్వాయ్‌లో జెట్టింగ్ మిషన్లను ఏర్పాటు చేసి చరిత్రకెక్కింది. గతంలో ఎన్నడూ సీఎం కాన్వాయ్‌కి జెట్టింగ్ మిషన్లు ఏర్పాటుచేసిన దాఖలాలు లేవు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం సంచరించే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో జెట్టింగ్ మిషన్లు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా రెండు ఏర్పాటుచేశారు. వీటి కోసం ఏడాదికి రూ.79,20,000 చెల్లిస్తున్నారు. రెండేండ్లుగా ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగిస్తున్నారు. ఆ కాంట్రాక్టర్ జలమండలిలోని సంబంధిత సీజీఎం, డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారికి అత్యంత సన్నిహితుడు అనే ప్రచారం జరుగుతున్నది.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల తొలగింపు.. ఆగ్రహం వ్యక్తం చేసిన సిబ్బంది

పొమ్మనలేక పొగ పెట్టిన చందంగా కోఠిలోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) దవాఖానాలో ఆర్యోగశ్రీ పథకం కింద పనిచేస్తున్న 24 మంది ఉద్యోగుల దుస్థితి మారింది. గత 15 ఏళ్లుగా ఈఎన్‌టీ దవాఖానాలోని ఓపీ రిజిస్ట్రేషన్, ఎక్స్‌రే, ఆడియాలజీ, రేడియాలజీ, ధోబీ తదితర విభాగాలలో సేవలందిస్తున్న 24 మంది ఉద్యోగులు సెప్టెంబర్ 1న విధులకు హాజరు కాలేదు. దీంతో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రొఫెసర్ ఓరుగల్లు రవి శంకర్ ప్రజాపతి ప్రత్యామ్నాయంగా సెక్యూరిటీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినులతో ఓపీ రిజిస్ట్రేషన్, ఎక్స్‌రే, అంబులెన్స్ డ్రైవర్, రేడియాలజీ, ఆడియాలజీ విభాగాలలో పని చేయించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నామని వారు వివరించారు. విషయమై దవాఖాన ఇంచార్జి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా తాము ఆరోగ్యశ్రీ ఉద్యోగులను వద్దని చెప్పలేదని, గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇస్తామని చెప్పామని అన్నారు. కానీ సెప్టెంబర్ నెల నుండి వేతనాలు అందించలేమని స్పష్టంగా చెప్పామన్నారు. అందుకే 1వ తేదీ నుండి వారికి అటెండెన్స్ రిజిస్టర్‌ను రద్దు చేశామన్నారు. కాగా ఆరోగ్యశ్రీ కింద పని చేస్తున్న ఉద్యోగులను తొలగిస్తామని చెప్పలేదని ఆయన వివరించారు. ఈ నెల నుండి జీతాలు ఇవ్వడం కష్టంగా ఉందంటే వారే విధులకు రాలేదని అన్నారు. ప్రభుత్వ ఈఎన్‌టీ దవాఖానాలో ఆర్యోగశ్రీ పథకం కింద గత 15 ఏళ్లుగా వరుసల వారిగా 24 మంది ఉద్యోగులను తీసుకొని దవాఖానాలోని పలు విభాగాలలో పని చేయిస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు నెలలుగా ఆరోగ్యశ్రీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.





## మునుగోడులో బీజేపీ నాయకుల అరెస్ట్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కుటుంబంపై బీజేపీ జిల్లా కార్యాలయంపై సోమవారం సాయంత్రం జరిగిన దాడిని ఖండిస్తూ మునుగోడులో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడానికి ప్రయత్నించిన నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారు..తెలంగాణ రాష్ట్రంలో ఇది ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు,ఇది ప్రజా పాలన కాదు,,ఇది రౌడీ పాలన అని జరుగుతుందని ఎద్దేవా చేశారు.త్వరలోనే రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెబుతున్నారని అన్నారు..పగిల్ల బిక్షం,కంభంపాటి నరసింహ,అక్కెనపల్లి సతీష్,మండల ,నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవీయతను చాటుకున్న యువ శౌర్య సేన సైనికులు

**ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి మూడు యూనిట్ల రక్తదానం**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడటం గొప్ప మానవీయ కార్యమని నిరూపించారు యువ శౌర్య సేన సైనికులు. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో మధ్యప్రదేశ్‌కు చెందిన సునీల్ సింగ్ రాజ్‌పూత్ కాలేయ వైఫల్యంతో వారం రోజులుగా చికిత్స పొందుతున్నారు. ఆయనకు ఆపరేషన్ నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమని సమాచారం అందడంతో యువ శౌర్య సేన సైనికులు స్పందించారు. వెంటనే ఆసుపత్రికి చేరుకుని మూడు యూనిట్ల రక్తాన్ని దానం చేసి మానవీయతను చాటుకున్నారు. యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్ లంబు యాదవ్, కార్యవర్గ సభ్యులు శ్రీశైలం యాదవ్, నవీన్ పలుకూరు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్ లంబు యాదవ్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతులైన పురుషులు, మహిళలు రక్తదానం చేయవచ్చని తెలిపారు. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు ఉన్నవారు, 50 కిలోలకు పైగా బరువు ఉన్నవారు, తగిన హిమోగ్లోబిన్ స్థాయి ఉన్నవారు రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. రక్తదానం విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, ఆరోగ్యవంతులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మనం అందించే రక్తం అవసరమైన సమయంలో ఒకరి ప్రాణాన్ని కాపాడటమే కాకుండా, రక్తంలోని వివిధ భాగాల ద్వారా మరింత మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. “మన రక్తం మరొకరి ప్రాణానికి భరోసా.. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి” అని రవీందర్ లంబు యాదవ్ కోరారు.





# ప్రజానేత జన్మదినం..సేవా స్ఫూర్తి..!!

- చందుపట్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- ఎమ్మెల్యేకు వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు
- మెగా రక్తదాన శిబిరంతో సామాజిక బాధ్యత చాటింపు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** పరకాల నియోజకవర్గ శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సేవలను, నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమం చేపట్టడం ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ కోసం ఉద్యోగుల పోరుబాట..!!

- సీపీఎస్‌కు వ్యతిరేకంగా భూపాలపల్లిలో ఆందోళన
- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్
- ప్రభుత్వ హామీని అమలు చేయాలని విజ్ఞప్తి



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదీని ‘సీపీఎస్ విద్రోహ దినం’గా పాటిస్తూ ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రతపై ప్రభావం పడుతోందని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణతోనే ఉద్యోగులకు భరోసా కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు అంజలిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రస్తుత ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులందరికీ ఎలాంటి అసమానతలు లేకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు కోరారు. ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కల్పించడంలో పాత పెన్షన్ విధానం కీలకమని వారు తెలిపారు. సీపీఎస్ విధానాన్ని కొనసాగించడం వల్ల ఉద్యోగుల్లో భవిష్యత్‌పై ఆందోళన నెలకొందని, ప్రభుత్వం ఉద్యోగుల సమస్యను సానుకూలంగా పరిశీలించి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉద్యోగుల పక్షాన సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ పరిపాలనా అధికారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు బందెల జితేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనిగాల కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు కుర్రె కుమార్, రెవెన్యూ డివిజన్ అధికారి, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, గ్రామ పరిపాలనా అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**క్రైమ్ మిర్రర్,శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. మండలంలోని 45 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.23 లక్షల 50 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కాలే యాదయ్య అందజేశారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లారం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొల్లారం ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# తపాల శాఖ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి







- నూతన కార్యాలయం ద్వారా మరింత మెరుగైన సేవలు
- తపాలా కార్యాలయ
- ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ వి వీరభద్ర స్వామి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సమాజంలో పెరిగిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో తపాల శాఖ అందిస్తున్న సేవలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని తపాలా కార్యాలయ ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ వి వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉప తపాలా శాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐపిపిబి మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ తపాలా శాఖ అందిస్తున్న వివిధ సేవలు, పొదుపు పథకాలు, బీమా, ఐపిపిబి సేవల ఉపయోగం గురించి ప్రజలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక డిసిడిపి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తపాల శాఖ అందిస్తున్న వివిధ ప్రజా ప్రయోజనకరమైన సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం పోస్టుమాస్టర్ జి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో తపాలా కార్యాలయ ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ వి వీరభద్ర స్వామి మాట్లాడుతూ నూతన ఉప తపాలా కార్యాలయం ద్వారా నేలకొండపల్లి, పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన తపాలా సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. భారత తపాలా శాఖ కేవలం ఉత్తరాలు చేరవేయడమే కాకుండా, ప్రజలకు అనేక రకాల ఆధునిక, ఆర్థిక, డిజిటల్ సేవలను అందిస్తోందన్నారు. మెయిల్, పార్శిల్ సేవలు స్పీడ్ పోస్ట్, రిజిస్టర్డ్ పోస్ట్ వంటి అత్యవసర పత్రాలు, వస్తువులను సురక్షితంగా వేగంగా దేశ విదేశాలకు పంపించవచ్చన్నారు. ఇంటి వద్ద నుంచే వీటిని బుకింగ్ చేసుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. లాజిస్టిక్స్ ఈ-కామర్స్ సంస్థలకు పోటీగా తక్కువ ఖర్చుతో పార్శిళ్లను రవాణా చేసే అద్భుతమైన సేవలను అందిస్తుందన్నారు. ఆర్థిక, బ్యాంకింగ్ సేవలు, పోస్టాఫీసు పొదుపు పథకాలు సేవింగ్స్ అకౌంట్ (ఎస్ బి), రికరింగ్ డిపాజిట్ (ఆర్ డి), టైమ్ డిపాజిట్ (టీడీ), మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (ఎంఐఎస్), సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీ ఎస్-ఎస్), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), ద్వారా ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అవసరమైన సేవలను అందిస్తుందన్నారు. సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్ వై) బాలికల భవిష్యత్తు కోసం అద్భుతమైన పొదుపు పథకమని ఆడపిల్లలు కలిగిన ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి) ద్వారా ఇంటివద్దనే డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, మనీ ట్రాన్స్‌ఫర్, బిల్లుల చెల్లింపులు చేస్తుందన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పిఎల్ఐ) ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ నిపుణుల కోసం తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభాలు అందించే జీవిత బీమాలో చేరి ఉద్యోగులు ప్రైవేటు నిపుణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించిన గ్రామీణ తపాలా జీవన బీమా (ఆర్ పిఎల్ఐ) ప్రజలకు ఎంతగానో మేలు చేస్తుందన్నారు. ఇతర డిజిటల్, రిటైల్ సేవలు పోస్టాఫీసుల ద్వారా కొత్త ఆధార్ నమోదు, మొబైల్ నంబర్, అడ్రస్ వంటి అప్‌డేట్ సేవలను, పాస్‌పోర్ట్ సేవలు (పిఓపిఎస్కే) పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల ద్వారా పాస్‌పోర్ట్ దరఖాస్తుల స్వీకరణ వంటి సేవలు అందిస్తుందన్నారు. ప్రభుత్వ పింఛన్లు, వేతనాలు, వృద్ధాప్య పింఛన్లు, ఉపాధి హామీ (ఎమ్ఎన్ఆర్ఇజిఈఎస్) వేతనాల పంపిణీ సేవలతో పాటు విదేశాల నుంచి వచ్చే డబ్బును (మనీ ట్రాన్స్ఫర్) కూడా తక్షణమే తీసుకోవచ్చు అన్నారు. పోస్టల్ శాఖ అందిస్తున్న అద్భుతమైన అధునాతనమైన సేవలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం సూపరింటెండెంట్ వి వీరభద్రస్వామిని తపాల శాఖ సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఖమ్మం సౌత్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ పి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, తపాలా శాఖ మెయిల్ ఓవర్ సీర్స్ పి నాగేశ్వరరావు, ఎం లక్ష్మణ్, పోస్టల్ అసిస్టెంట్ కనకాచారి, పోస్ట్మాన్ ఉపేందర్ రెడ్డి, వివిధ గ్రామాల బిపిఎంలు కణతాల గోవిందరావు, వి ఉపేందర్ రావ్, వి మోహన్ రావు, కృష్ణవేణి, జానకమ్మ, ఏబిపిఎంలు ప్రణయ్, రాకేష్, తిరుమలేష్, చంద్రశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య పై సంచలన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు

**కోదాడ సెప్టెంబర్ 01 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలు విధానాలకే పరిమితం కావాలని, వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ సంస్కారం కాదని అన్నారు."ఇతరులపై విమర్శలు చేసే ముందు.. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలి. రూ.5 కోట్ల వ్యవహారంపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలి" అని రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజకీయ విభేదాలు ఉంటే ప్రజా సమస్యలు, అభివృద్ధి, విధానాలపై మాట్లాడాలని సూచించారు. వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.మాజీ ఎమ్మెల్యే గత రాజకీయ వ్యవహారాలపై పలు ఆరోపణలు ఉన్నాయని, వాటిపై ముందుగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కృష్ణారావు అన్నారు.ఆరోపణలు నిజం కాకపోతే అందుకు సంబంధించిన వాస్తవాలను వెల్లడించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులపై నిరాధార ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు కొనసాగిస్తే ప్రజాక్షేత్రంలోనే తగిన సమాధానం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. "రాజకీయాల్లో విమర్శలకు హద్దులు ఉండాలి.. ఆధారాలు లేని ఆరోపణలకు ప్రజలే తగిన తీర్పు ఇస్తారు" అని రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు.





## తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** విద్య వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదు అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.నెల రోజుల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి సర్వేలో వచ్చిన సమస్యలపై తహశీల్దార్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు.

## వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేక దృష్టి సారించారు. మున్నేరు నదిలో ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయంగా అనువైన చెరువులను మంగళవారం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులు, సంభాద్రి ఉత్సవ కమిటీ తో కలిసి నిమజ్జనానికి అనువైన చెరువులను సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందులో భాగంగా ఖమ్మం అర్బన్ మండలంలోని దంసలాపురం గ్రామపంచాయతీ లోని కొత్తూరు చెరువు సందర్శించి పరిశీలించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. నిమజ్జన ప్రాంతాల్లో విగ్రహాల తరలింపు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, భక్తుల భద్రత తదితర అంశాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, భానుప్రకాష్, సంభాద్రి ఉత్సవ కమిటీ వినోద్ లాహుటి, విద్యాసాగర్ శ్రీహరి, ప్రసన్నకృష్ణ,సుధాకర్ యుగేందర్ శర్మ, సురేష్ శర్మ పాల్గొన్నారు.





## తెలంగాణ జలసిరి కార్యక్రమం పై అవగాహన ర్యాలీ

**కోదాడ సెప్టెంబర్ ( 01) క్రైమ్ మిర్రర్** కోదాడ : తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలుకూరు గ్రామంలోని రైతులతో, గ్రామ ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ సీఈఓ శిరీష గ్రామపంచాయతీ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూనీటి యొక్క ఆవశ్యకతను ఎన్నో ప్రభావంతో ఏర్పడే నీటి కొరత గురించి, అలాగే నీటిని ఎలా పొదుపు చేయాలి? ఎలా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలనే అవగాహన కల్పించారు ప్రభుత్వం ప్రతి ఇంటికి ఇంకుడు గుంటలు, వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు, వాటర్ రీఛార్జ్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏ పీ ఓ నిర్మల, పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, గ్రామపంచాయతీ పాలకవర్గం, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు రెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రంగాపూర్ గ్రామానికి చెందిన ఆలే సత్యనారాయణ అలియాస్ సత్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సత్యనారాయణ అనే వ్యక్తి గత మూడు సంవత్సరాలుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా ప్రాంతం నుంచి లకన్ అలియాస్ లాలా, సునీత అనే వ్యక్తుల వద్ద నుంచి కిలోల చొప్పున గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో యువతకు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కో ప్యాకెట్‌ను రూ.300 నుంచి రూ.400 వరకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. యువతను గంజాయికి బానిసలుగా మార్చేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గంజాయిని కొనుగోలు చేసినా, సేవించినా, విక్రయించినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై పేర్కొన్నారు.




# శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- ఫత్తేపూర్ రోడ్డు నిర్మాణం.. వినాయక నిమజ్జన ఏర్పాట్లపై కౌన్సిలర్ చాకలి అశోక్ డిమాండ్
- మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్
- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్వేత పాండురంగారెడ్డి




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎ. యోగేష్ ఆధ్వర్యంలో సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలపై కౌన్సిలర్లు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా భూగర్భ మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం తదితర అంశాలపై కౌన్సిలర్లు తమ సూచనలు, సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

### ఫత్తేపూర్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

13వ వార్డు కౌన్సిలర్ చాకలి అశోక్ మాట్లాడుతూ.. ఫత్తేపూర్ రహదారి గుంతలమయంగా మారిందని, ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పరిస్థితి మరింత అధ్వానంగా తయారైందని అన్నారు. ఈ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

### వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అశోక్ కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మూసీ నది పరివాహక ప్రాంతంలో క్రేన్లు, సీసీ కెమెరాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. కౌన్సిల్ సమావేశంలో చర్చించిన అంశాలపై అధ్యయనం చేసి త్వరితగతిన అవసరమైన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి విలువైన సూచనలు అందిస్తూ సమావేశానికి సహకరించిన కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులకు చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ శ్వేత పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు ఎర్రోళ్ల ఆనంద్‌రావు, బిసోళ్ల సంధ్యారాణి, గుండా గిరిజ, మణికొండ లలిత, భానూర్ కృష్ణ, వన్నెపాగ ఉషా విజయ్‌కుమార్, బండ్లగూడెం ప్రశాంత్, పీచరి అఖిల యాదిరెడ్డి, వాకిటోళ్ల గణేష్, రాజండ్ల వసంత, పైముద బేగం, దండు రాజేశ్వర్, చాకలి అశోక్ తదితరులు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, గరిష్ట సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ డా. జి.వి. మహేష్ నాథ్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో ఖమ్మం యూనిట్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షిదారులను లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మనస, ఖమ్మం యూనిట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా.. కల్వకుర్తిలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి విస్తృత పర్యటన

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎల్లికల్ రోడ్డులో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి, నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి బస్‌స్టాండ్ పరిసరాల్లోని స్ట్రీట్ వెండర్స్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. సాయంత్రం 4 గంటలకు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎం సహాయనిధి చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు కల్వకుర్తి పట్టణంలో హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలో రాత్రివేళల్లో మెరుగైన వెలుగులు, ప్రజలకు భద్రత, రాకపోకలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ఫతేనగర్ ఫ్లైఓవర్‌కు అత్యవసర మరమ్మతులు చేపట్టాలి

**బాలానగర్, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్):** మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి జోన్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ధాకు నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈమేరకు ప్రధానంగా ఫతేనగర్ ఫ్లైఓవర్‌పై అత్యవసర రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని, అలాగే ఫతేనగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పెన్షన్ దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ఆమోదించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఫ్లైఓవర్‌పై రహదారి పరిస్థితి కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మరమ్మతులను ఆలస్యం చేయకుండా చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సమర్పించిన వినతిపత్రంపై డిప్యూటీ కమిషనర్ ధాకు నాయక్ సానుకూలంగా స్పందించారు. ఫతేనగర్ ఫ్లైఓవర్ మరమ్మతు పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పెన్షన్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. క్రాంతి ముదిరాజ్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సమన్వయకర్త కె. రాజు ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్ మద్దూరి రాము, ఐజాజ్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కాంగ్రెస్ డివిజన్ నాయకులు తెలిపారు.

## హిట్ అండ్ రన్ కేసు.. రాయదుర్గం పీఎస్‌లో సందీప్.. వీడియో

హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించి టీటీడీ బోర్డ్ మెంబర్, ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కుమారుడు సందీప్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని తెలిసిందే. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో బీహార్‌కు చెందిన నందులాల్ ప్రాణాలు కోల్పోయాడు. హిట్ అండ్ రన్ కేసులో సందీప్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు రాయదుర్గం పీఎస్‌కు తరలించారు. అక్కడ సందీప్ చైర్‌లో కూర్చున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. ఈ వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు రోటరీ నుంచి ఖాజాగూడ మెయిన్ రోడ్డు మార్గంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సందీప్ అతివేగంగా నడుపుతూ వచ్చిన కారు రోడ్డు దాటుతున్న నందులాల్‌ను తీవ్రంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న నందులాల్‌ను కాపాడేందుకు జైద్ షా ఖాద్రీ అనే విద్యార్థి స్పందించి, తన కారులో ఆసుపత్రికి తరలిస్తుండగా ఈ మార్గంలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. సందీప్ కారును మరో మహీంద్రా కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ అనూహ్య పరిణామాల మధ్య గాయపడిన నందులాల్ మృతి చెందాడు. ప్రమాదానికి పాల్పడిన తర్వాత వెనుక నుంచి ఢీకొట్టిన మహీంద్రా కారు ఏమాత్రం ఆగకుండా అక్కడి నుంచి పరారైంది.

# గుంటూరు మిర్చి యార్డ్ సందర్శించిన పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి సెప్టెంబర్ 01 క్రైమ్ మిర్రర్:** వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా పాలకవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ జిల్లాలోని గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించారు. అక్కడ మిర్చి యార్డ్ ను పరిశీలించి, రైతులకు లాభసాటిగా పంటల కొనుగోలు విధానం,ఈ-నామ్ ద్వారా వేలం వేసే పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.ఈ అధ్యయనం పెబ్బేరు మార్కెట్ అభివృద్ధికి ఉపయోగపడుతుందని మార్కెట్ వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు మోతే రాములు,నరసింహనాయుడు,రామన్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్ బూరమోని రాములు,భాను ప్రకాష్ రెడ్డి,సురేందర్ గౌడ్,రాములు పాల్గొన్నారు



## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా.. కల్వకుర్తిలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి విస్తృత పర్యటన





**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎల్లికల్ రోడ్డులో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి, నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి బస్‌స్టాండ్ పరిసరాల్లోని స్ట్రీట్ వెండర్స్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. సాయంత్రం 4 గంటలకు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎం సహాయనిధి చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు కల్వకుర్తి పట్టణంలో హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలో రాత్రివేళల్లో మెరుగైన వెలుగులు, ప్రజలకు భద్రత, రాకపోకలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ మేరామ యాడి ఆలయ నిర్మాణానికి 100 బస్తాల సిమెంట్ అందజేసిన నాగులు నాయక్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వెల్దండ మండలం నగరగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న శ్రీ మేరామ యాడి నూతన ఆలయానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగులు నాయక్ తనవంతు సహాయంగా 100 బస్తాల సిమెంట్ అందజేశారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేందుకు అవసరమైన నిర్మాణ సామగ్రిని అందించడం ద్వారా ఆయన సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగులు నాయక్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి గ్రామాల సామాజిక, సాంస్కృతిక పురోగతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి విలువైన సహకారం అందించిన నాగులు నాయక్‌కు గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అందించిన సహాయం ఆలయ నిర్మాణ పనులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లాలు నాయక్, పూజారి బిక్కు నాయక్, శ్రీను, వాస్య, కిష్టా, లోకిలాల్, గుండ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# భువనగిరిలో ఉద్రిక్తత

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 01 : భువనగిరిలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బీజేపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. అనంతరం భువనగిరి జిల్లా బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకుని కార్యాలయంపై దాడి చేశారు. బీజేపీ నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ల దాడికి పాల్పడటంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇరువర్గాలు పరస్పరం దాడులకు దిగడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు లాఠీచార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

# పట్టపగలే ఆటో ట్రాలీ బ్యాటరీ చోరీ

రుద్రంపూర్, సెప్టెంబర్ 01 : రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో పట్టపగలే ఆటో ట్రాలీ బ్యాటరీ చోరీకి గురైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో దహన సంస్కారాల నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న ఎన్.డి. రేవంత్ తన ఆటో ట్రాలీని రోజు మాదిరిగానే రుద్రంపూర్ మార్కెట్ కాంప్లెక్స్ సమీపంలోని సులబ్ కాంప్లెక్స్ ప్రాంతంలో నిలిపి ఉంచాడు. మంగళవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు ఆటో ట్రాలీకి చెందిన సుమారు రూ.5 వేల విలువైన బ్యాటరీని చోరీ చేసినట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు వెంటనే టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. గత కొన్ని రోజులుగా ఆటోల టైర్లు, బ్యాటరీల చోరీలు తగ్గుముఖం పట్టాయని భావిస్తున్న సమయంలో మళ్లీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. రుద్రంపూర్ ప్రాంతంలో పెరుగుతున్న చోరీలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.



# 'చట్టాలపై పరిపూర్ణమైన అవగాహన అవసరం'




రామగిరి, సెప్టెంబర్ 01 : మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో (ఎంజీయూ) నూతనంగా ప్రవేశపెట్టిన 3 సంవత్సరాల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో చేరిన విద్యార్థులకు మంగళవారం అవగాహన (ఇండక్షన్) కార్యక్రమం ఘనంగా జరిగింది. విశ్వవిద్యాలయ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆకుల రవి అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, నల్లగొండ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి వసంత్ పాటిల్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి.పురుషోత్తం రావు హాజరై ప్రసంగించారు.

**సమగ్ర అధ్యయనంతోనే న్యాయమైన వాదనలు : జడ్జి పి. పురుషోత్తం రావు**

వృత్తిలో నిబద్ధత, నైపుణ్యం ఉన్నవారికి సమాజంలో మెరుగైన అవకాశాలతో పాటు సంతృప్తికరమైన భవిష్యత్ ఉంటుందని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి.పురుషోత్తం రావు అన్నారు. చట్టబద్ధమైన పాలన సాగడంలో న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమైంది. ప్రతి సమస్యను సమగ్రంగా అధ్యయనం చేసి, సంయమనం పాటిస్తూ సమాజాన్ని ఆకళింపు చేసుకున్నప్పుడే సరైన వాదనలు వినిపించడం సాధ్యమవుతుందని తెలిపారు.

**క్రమశిక్షణతో ఉత్తమ న్యాయకోవిదులుగా ఎదగాలి : జిల్లా జడ్జి వసంత్ పాటిల్**

న్యాయవృత్తి ద్వారా సమాజానికి విశేష సేవలు అందించవచ్చని జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి వసంత్ పాటిల్ తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, సమగ్ర అధ్యయనం ద్వారా మంచి న్యాయ కోవిదులుగా ఎదిగి శాసనబద్ధ వ్యవస్థ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంజీయూ నుండి నాణ్యమైన మానవ వనరులు న్యాయరంగంలోకి రావాలని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆకాంక్షించారు. విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఆంగ్ల భాషా నైపుణ్యాల కోసం విశ్వవిద్యాలయంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. లా కళాశాల మంజూరుకు బడ్జెట్, అధ్యాపక పోస్టులతో సహా సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో ఇప్పటివరకు 58 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంజీయూ రిజిస్ట్రార్ కొప్పుల అంజిరెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ రఘురామారావు, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరీష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు ఏ.మురళీధర్ రావు, మునగాల కొండలరావు, అనంతరెడ్డి, వెంకటేశ్వర్లు, దర్శనం నరసింహ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు

# సీపీఎస్ రద్దు కోరుతూ ఉపాధ్యాయుల నిరసన



జూలూరుపాడు, సెప్టెంబర్ 01 : కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంను వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ఓపీఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. సీపీఎస్ అంతం -- ఉద్యోగుల పంతం నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా ముక్తకంఠంతో తమ నిరసన గళాన్ని వినిపించారు. ?ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల, జిల్లా టీజీఈ జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని స్పష్టం చేశారు. గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని, నూతన వేతన సవరణ సంఘం పీఆర్‌సీ నివేదికను ప్రకటించి అమలు చేయాలని కోరారు.? ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా నాయకుడు బోడ కృష్ణతో పాటు పీఆర్‌టీయూ, యూటీఎఫ్, టీటీఎఫ్ మండల బాధ్యులు, ఉపాధ్యాయులు ఉమ, శాంతకుమారి, వెంకటేశ్వర్లు, జీవీఆర్ ప్రసాద్, అరుణకుమారి, లలిత, సునీత, సావిత్రి, ఉపేంద్రమ్మ పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక దాడి.. నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష

మాయామాటలతో మభ్యపెట్టి బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించిదని పహాడిషరీఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. 2023లో పోలీస్‌స్టేషన్ పరిధిలోని సొహెల్ కాలనీ ఎర్రకుంట ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం తమ కూతురు(16) అమ్మాయి కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సాంకేతికతను వినియోగించి తప్పిపోయిన బాలిక కోసం గాలించారు. భాదితుల నివాసానికి సమీపంలో నివసించే ఆటో డ్రైవర్ సయ్యద్ ముఖరమ్(26) మైనర్ తో పరిచయం పెంచుకున్నాడు.ఇంటెలిజెన్స్ కోర్సులలో చేరడం ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించిన నిందితుడు బాధితురాలిని తన ఇంటికి తీసుకెళ్లి పలుమార్లు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు, కనిపించకుండా వెళ్లిపోయినట్లు ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తుచేసిన పోలీసులు బాధితురాలు ముఖరమ్ వద్ద ఉన్నట్లు సాంకేతిక ఆధారాలతో గుర్తించారు. నిందితుని వద్ద నుండి బాధితురాలిని రక్షించిన పోలీసులు బాధితురాలికి వైద్య సహాయం అందించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితునిపై ఫోక్సో కేసు నమోదు చేసి



కోర్టులో బలమైన సాక్ష్యాలతో చార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఎల్‌బీ నగర్ కోర్టు పోలీసులు అందించిన సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం ముఖరమ్‌ను దోషిగా తేల్చిందన్నారు. నిందితునికి కోర్టు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు లక్ష రూపాలయ జరిమాన విధించినట్లు ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయరణ రెడ్డి తెలిపారు. కోర్టులో సాక్ష్యాలను అందించడంతోపాటు నిందితునికి శిక్ష పడే విధంగా ప్రయత్నించిన కోర్టు సిబ్బందిని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి అభినందించారు.లీగల్ ఎయిడ్ సేవలను అన్వేషించడం

# గత పాలకుల తప్పులకు చెక్.. భూ ప్రక్షాళనకు కాంగ్రెస్ శ్రీకారం!

**ధరణి పేరుతో జరిగిన అక్రమాలకు ముగింపు.. భూభారతితో పారదర్శకత**
**హైడ్రాతో ఆక్రమణల చెర నుంచి ప్రభుత్వ స్థలాలకు విముక్తి**
**నారాయణపురంలో 780 మంది రైతులకు 1,337 ఎకరాల పంపిణీ**
**వసంతనగర్ 22-ఏ భూముల సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం**
**కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ వెల్లడి**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా జరిగిన భూ వ్యవహారాలను ప్రక్షాళన చేస్తూ, ప్రతి ఒక్కరికీ చట్టబద్ధమైన హక్కులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా అడుగులు వేస్తోందని కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు, వసంతనగర్ డివిజన్ నేత గాదె శివ స్పష్టం చేశారు. ఫారెస్ట్, అసైన్డ్, ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్ధంగా మార్చుకుని, ధరణి రికార్డుల్లో చేర్చి రైతుబంధును సైతం అక్రమంగా పొందారని ఆయన గత పాలకుల తీరుపై మండిపడ్డారు. దళితులకు మూడు ఎకరాలు, రైతు రుణమాఫీ అని చెప్పి గత ప్రభుత్వం ప్రజలను దారుణంగా మోసం చేసిందని ఆయన విమర్శించారు.

**ప్రజల భూమి ప్రజల హక్కు**

ప్రజల భూమి ప్రజల హక్కు అనే సిద్ధాంతంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని శివ తెలిపారు. గతంలో అవసరాల కోసం కేటాయించిన స్థలాలు ఆక్రమణలకు గురైతే, వాటిని హైడ్రా ద్వారా తిరిగి ప్రజా వినియోగంలోకి తీసుకువచ్చే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ధరణి రికార్డులను రద్దు చేసి, భూభారతి ద్వారా భూ రికార్డులను ప్రక్షాళన చేసి నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగేలా సర్కారు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**అమలైన నారాయణపురం రైతుల కల**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అనడానికి మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం రైతుల కలను నెరవేర్చడమే నిదర్శనమని శివ గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా నారాయణపురం గ్రామంలోని భూములన్నింటినీ ధరణి కారణంగా ఫారెస్ట్ జాబితాలో చేర్చారు. దీంతో ఏళ్ల తరబడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరించి, 780 మంది రైతులకు ఏకంగా 1,337 ఎకరాలకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను మంత్రులు



పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క స్వయంగా అందజేశారు. దశలవారీగా భూ సర్వే చేపట్టి క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టా బుక్ అందజేస్తామని మంత్రి పొంగులేటి ఆ సభలో స్పష్టం చేశారు.

**వసంతనగర్ భూములపై స్పష్టమైన హామీ**

వసంతనగర్ భూముల విషయంలోనూ ప్రజల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గాదె శివ భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ భూములకు అడ్డంకులు ఏర్పడ్డాయని, వీటిని 22ఏ జాబితాలో చేర్చిన పాపం గత పాలకులదేనని విమర్శించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. వసంతనగర్ భూముల సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. హామీ అంటే కాంగ్రెస్ హామీ అమలు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అభివర్ణించారు. అక్రమాలు, అన్యాయాలకు ముగింపు పలికి నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని, వసంతనగర్ ప్రజలంతా కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ వెంట నడవాలని గాదె శివ పిలుపునిచ్చారు.

# గురువు వెలిగిస్తేనే...
## భావితరం బాట సుగమం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** విద్య అంటే కేవలం అక్షర జ్ఞానం కాదు. మనిషిని సంస్కారవంతుడిగా, బాధ్యతాయుతమైన పౌరుడిగా, సంపూర్ణ వ్యక్తిత్వం కలిగినవాడిగా తీర్చిదిద్దే ప్రక్రియ. ఆ విద్యకు దిశానిర్దేశం చేసే మహోన్నత వ్యక్తి గురువు. 'విద్య' అనే పదం సంస్కృతంలోని 'విద్' అనే ధాతువు నుంచి వచ్చింది. దాని అర్థం తెలుసుకోవడం, జ్ఞానాన్ని పొందడం. జీవితాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన జ్ఞానం, సంస్కారం, వివేకం కలగడమే విద్య యొక్క అసలు లక్ష్యం. విద్య మనిషిలో ఆలోచనా శక్తిని పెంపొందించాలి. మంచి--చెడులను విచక్షణతో గుర్తించే సామర్థ్యాన్ని కల్పించాలి. సమాజంలో బాధ్యతాయుతంగా జీవించే విధానాన్ని నేర్పాలి.

ప్రాచీన భారతీయ విద్యా విధానంలో విద్య అంటే కేవలం పుస్తక పరిజ్ఞానం కాదు. గురుకులాల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సేవాభావం, సత్ప్రవర్తన, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, సామాజిక బాధ్యతలను కూడా బోధించేవారు. అందుకే అప్పటి గురుశిష్య సంబంధం ఎంతో ఆత్మీయంగా ఉండేది. "విద్యా వినయేన శోభతే" --- విద్యకు వినయం తోడైతేనే దానికి సార్థకత. విద్య వల్ల అహంకారం పెరగకూడదు; బాధ్యత పెరగాలి. జ్ఞానం పెరిగే కొద్దీ మనిషిలో మానవత్వం కూడా పెరగాలి. విద్య యొక్క లక్ష్యం గురించి మహనీయులు ఎన్నో విలువైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద దృష్టిలో విద్య అనేది మనిషిలో అంతర్లీనంగా ఉన్న సంపూర్ణతను వెలికి తీయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అభిప్రాయం ప్రకారం, ఆలోచించగలిగే మేధస్సును, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడమే విద్య యొక్క ప్రధాన ఉద్దేశం. సోక్రటీస్ చెప్పిన "నిన్ను నీవు తెలుసుకో" అనే సందేశం కూడా విద్య యొక్క అంతరార్థాన్ని తెలియజేస్తుంది.

**గురువు... ఒక శిల్పి...**

విద్యార్థి ఒక ముడి శిల అయితే, గురువు ఒక శిల్పి. శిల్పి ఉలి దెబ్బలతో రాయికి అందమైన రూపం ఇచ్చినట్లే, గురువు తన జ్ఞానం, అనుభవం, క్రమశిక్షణ, ప్రేమ, మందలింపు, ప్రోత్సాహంతో విద్యార్థి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాడు.

ప్రతి విద్యార్థి ఒకే విధంగా ఉండదు. ఒకరికి సలహా అవసరం కావచ్చు. మరొకరికి ప్రోత్సాహం అవసరం కావచ్చు. ఇంకొకరికి క్రమశిక్షణ అవసరం కావచ్చు. విద్యార్థి అవసరాన్ని గుర్తించి, అతని సామర్థ్యాన్ని వెలికి తీయగలిగినవాడే నిజమైన గురువు. తన వద్ద చదువుకున్న విద్యార్థి తనకంటే గొప్ప వ్యక్తిగా ఎదగాలని కోరుకునేవాడే గురువు. ప్రపంచంలో గొప్ప స్థానాల్లో ఉన్న శాస్త్రవేత్తలు, వైద్యులు, న్యాయవాదులు, అధికారులు, రాజకీయ నాయకులు, కళాకారులు, సాంకేతిక నిపుణులు, వివిధ రంగాల ప్రముఖుల వెనుక ఏదో ఒక దశలో ఒక గురువు మార్గదర్శకత్వం ఉంటుంది. అందుకే గురువు ఒక వ్యక్తిని మాత్రమే కాదు, ఒక తరాన్ని తీర్చిదిద్దగల శక్తి. ఉపాధ్యాయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదు. అది ఒక బాధ్యత. ఒక సామాజిక సేవ. ఒక భవిష్యత్ నిర్మాణ కార్యక్రమం. గురువు తన జ్ఞానాన్ని విద్యార్థులకు పంచుతూ తాను కొవ్వొత్తిలా కరిగిపోతాడు. విద్యార్థుల విజయాన్ని తన విజయంగా భావిస్తాడు. విద్యార్థి ఎదుగుదలలో తన పాత్రను చూసుకుంటాడు. సంత్ కబీర్ దాసు గురువు గొప్పతనాన్ని వివరిస్తూ, గురువు ద్వారా దైవాన్ని దర్శించే మార్గం లభిస్తుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీజీ ఉపాధ్యాయులను భవిష్యత్తుకు సంరక్షకులుగా అభివర్ణించారు. హెచ్.జి. వెల్స్ అభిప్రాయంలో చరిత్రను నిర్మించే శక్తుల్లో ఉపాధ్యాయుడు అత్యంత ముఖ్యమైనవాడు. అందుకే దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.